క్లుప్తంగా

ఏకశిలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



ఐనవోలు : మండలంలోని పున్నేలు క్రాస్ వద్ద గల ఏకశిల స్కూల్‌లో శుక్రవారం ప్రీ ప్రైమరీ విద్యార్థులతో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను అభినందించి గోల్డ్ మెడల్, అప్రిసియేషన్ సర్టిఫికేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి.బాబా, వైస్ ప్రిన్సిపాల్ రవికిరణ్, టీచర్లు జయ కుమారి, నసీమా బేగం, అనూష, శ్రీనివాస్, అమర్, అరుణ్, పీఈటీలు, కొరియో గ్రాఫర్ రాజు పాల్గొన్నారు.

నియామకం



ఎల్కతుర్తి : నిజామాబాద్ జిల్లాలో ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన రైతు సంఘం రాష్ట్ర మహా సభల్లో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన ఉట్కూరి రాములు నియామకం అయ్యారు. ఆయన నియామకంపై సీపీఎం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

వృద్ధురాలిని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

దామెర : వృద్ధురాలిని ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటన హనుమకొండ జిల్లా దామెర మండలం పసరగొండ క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కనిపర్తి గ్రామానికి చెందిన నేరేళ్ల జయలక్ష్మి (65) దామెర మండలం పసరగొండ గ్రామానికి వెళ్తూ బస్సు దిగింది. రహదారి దాటుతున్న క్రమంలో ములుగుకు వెళ్తున్న వరంగల్–2 డిపో బస్సు వృద్ధురాలిని ఢీకొట్టింది. దీంతో ఆమె తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. వృద్ధురాలి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు సమాచారం.

ఉత్సాహంగా స్కూల్ డే



నడికూడ : మండలంలోని వరికోల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమలో మండల విద్యాశాఖ అధికారి కె.హనుమంతరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గణితఫోరం డైరీ ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: తెలంగాణ గణిత ఫోరం రూపొందించిన నూతన సంవత్సరం డైరీ 2025ని శుక్రవారం హనుమకొండలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ డి.వాసంతి ఆవిష్కరించారు. ఈ డైరీలో గణితశాస్త్రజ్ఞుల జీవిత చరిత్రలు, గణిత గుర్తులు, యూనిట్ కన్వర్షన్స్ ప్రాథమిక సూత్రాలు, ఫ్లోచార్టులు, లేబరేటరీ మాన్యువల్ అంశాలను పొందుపర్చడంతో గణితశాస్త్ర ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా డీఈఓ గణితఫోరం బాధ్యులను అభినందించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంధ్యారాణి, కమ్యూనిటీ మొబలైజింగ్ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, ఉపగణాంక కోఆర్డినేటర్ రఘుచందర్, గణిత ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోటం భాస్కర్, ప్రధాన కార్యదర్శి బోయినపెల్లి మహేష్, కోశాధికారి పుల్లూరు మల్లికార్జున్, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

మట్టికుండలకు పెరిగిన గిరాకీ

కాజీపేట : వేసవి ఎండలు మండుతుండటంతో మా ర్కెట్‌లో మట్టి కుండలకు గిరాకీ పెరిగింది. వీటితో పాటు ప్రస్తుతం వివిధ ఆకృతుల్లో వచ్చిన మట్టిపాత్రలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. గుజరాత్‌లో తయారు చేసిన కుండలను నగరంలోని అనేక ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. మట్టి పాత్రల్లో చేసిన వంట రుచికరంగా ఉంటుందని, ఆరోగ్యకరమని నిపుణులు సూచిస్తున్నారు. ఫ్రిజ్‌లలో పెట్టే నీరు చల్లగా ఉన్నా అనారోగ్య సమస్యలకు కారణమవుతుందనే భావనతో ఇటీవలి కాలంలో చాలా మంది మట్టి కుండల వాడకం వైపు మొగ్గుచూపుతున్నారు.

కమిటీ ఎన్నిక

హసన్‌పర్తి : డెమోక్రటీవ్ టీచర్స్ ఫెడరేషన్(డీటీఎఫ్) మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాడూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉషారాణి ,పి.ఉదయ్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, కార్యదర్శులుగా అజయ్, లలిత, జిల్లా కౌన్సిలర్స్‌గా సారంపాణి, అంజనీదేవి, ఎస్. భాస్కర్‌రెడ్డి, ఆడిట్‌కమిటీ కన్వీనర్‌గా రాజయ్య, సభ్యులుగా శ్రీనివాస్, శ్రీదేవి ఎన్నికయ్యారు.

రైతులకు అండగా ‘ఉపాధి హామీ’



వెల్లంపల్లి గ్రామంలో సాగుచేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోట



డ్రాగన్‌ఫ్రూట్ తోటను చూపిస్తున్న రైతు సంతోశ్

- 100 శాతం సబ్సిడీతో పండ్ల తోటల పెంపకం
- పశువుల కోసం పెడ్ల నిర్మాణం
- మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్న అధికారులు

పరకాల : వేసవిలో ప్రజలు ఖాళీగా ఉండకుండా ఉపాధి హామీ పథకం అండగా నిలుస్తోంది. 100 శాతం సబ్సిడీతో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు ఆర్థికంగా బలోపేతం చేస్తుంది. పరకాల డివిజన్‌లో అనేక మంది రైతులు పండ్ల తోటల పెంపకంపై దృష్టిసారిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్న, సన్నకారు రైతులు 5 ఎకరాల లోపు భూమి కలిగి ఉండి ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అందులో భాగంగా కొబ్బరి, నారింజ, బత్తాయి, దానిమ్మ, జామ, సపోటా, ఆపిల్‌బేర్, డ్రాగన్ ఫ్రూట్ ఇతర రకాల పండ్ల మొక్కలు నాటేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అదే విధంగా మునగ తోటలు, జామాయిల్, ఆయిల్ పామ్ మొక్కలను కూడా రైతులు వారి భూముల్లో నాటుకునే వీలు కల్పించింది. దీనికి గాను మొక్కలు నాటేందుకు గుంతల



జామాయిల్, మునగతోట సాగులో రైతులు



ఉపాధి హామీలో నిర్మించిన పశువుల షెడ్డు

తీయడం, కూలీల ఖర్చు, మూడు సంవత్సరాల వరకు ఉపాధి హామీ ద్వారా నిర్వహణ ఖర్చులు అందించనున్నట్లు ఉపాధి హామీ పథకం అధికారులు స్పష్టం చేశారు. రైతులకు అవసరమయ్యే వ్యక్తిగత పనులు నాడెం కంపోస్టు గుంత, అజోల్ల పెంపకం, పశువుల షెడ్లు వంటి పనులు కూడా ఉపాధి హామీ పనిలో 100 శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

డివిజన్‌లో 150 ఎకరాల పండ్ల తోటలు

పరకాల డివిజన్‌లోని శాయంపేట, పరకాల, దామెర, ఆత్మకూరు, నడికూడ మండలాల పరిధిలో సుమారు 150 ఎకరాల్లో 50 మంది రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు, జామాయిల్, ఆయిల్ పాం తోటలు సాగుచేస్తున్నారు. ఉపాధి హామీతో రైతులు ఆదాయం పొందుతున్నారు.

ఉపాధి హామీ పథకం గొప్ప అవకాశం



పంటసాగకు పెట్టుబడులతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల సాగు, పశువుల షెడ్లు నిర్మించుకోవచ్చు. ఆసక్తి గల రైతులు గ్రామపంచాయతీలో కార్యదర్శి వద్ద పేరు నమోదు చేసుకోవాలి. ఉపాధి హామీ పథకం రైతులకు గొప్ప అవకాశం. దీన్ని అర్హులైన రైతులందరూ వినియోగించుకోవాలి. క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కల్పించాలి.

– ఇందిరా, ఈజీఎస్ ఏపీఓ, పరకాల

నందనం సొసైటీని అభివృద్ధి చేస్తా

- సొసైటీ, వరంగల్ డీసీసీ బ్యాంక్, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

ఐనవోలు: నందనం సొసైటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని నందనం సొసైటీ, వరంగల్ డీసీసీ బ్యాంక్, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. అత్యంత పారదర్శకంగా రైతులకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం నందనం రైతు సేవా సహకార సంఘంలో 53వ మహాజన సభ సమావేశం నిర్వహించారు. ముందుగా సొసైటీ సీఈఓ సంపత్‌కుమార్ 2024–25 సంవత్సరానికి సంబంధించిన ప్రగతి నివేదికను రైతులకు చదివి వినిపించారు. సొసైటీ ద్వారా క్రాప్, బంగారు, కర్షక మిత్ర, మార్ట్‌గేజ్ లోన్లు అందిస్తున్న వివరాలను అంకెలతో సహా వివరించారు. అనంతరం చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా నందనం సొసైటీ పనిచేస్తోందన్నారు. సొసైటీకి ఆదాయ వనరులు సృష్టిస్తున్నట్లు చెప్పారు. సొసైటీ పరిధి అన్ని గ్రామాల్లో షాపులు ఏర్పాటు చేసి ఎరువులు, విత్తనాలు, ఫెస్టిసైడ్, తక్కువ ధరకు అందిస్తున్నట్లు తెలిపారు. మార్టుల్లో



మహాజన సభలో మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

నిత్యావసర వస్తువులు ఎంఆర్పీ కంటే 5 శాతం తక్కువకే అందిస్తున్నట్లు చెప్పారు. రుణాలు పొందిన రైతులు తమకు ఇచ్చిన గడువులోగా తిరిగి చెల్లించాలన్నారు. సొసైటీ, బ్యాంకు ద్వారా అందించే అన్ని రకాల రుణాల్ని వినియోగించుకోవాలని కోరారు. డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సొసైటీ ద్వారా పెట్రోల్ పంపు ఏర్పాటు చేయాలని పలువురు కోరగా.. పరిశీలనలో ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు, డైరెక్టర్లు బుచ్చిరెడ్డి, ఏలేంద్ర, రాంచంద్రం, ఝెసోబు, సంపత్‌రావు, కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లి, కూతురుకు అండగా సఖి

కాజీపేట అర్బన్ : మానసిక పరిస్థితి బాగాలేని తల్లిని, చిన్నారి కూతురుకు అండగా నిలిచి సఖి వన్‌స్టాప్ సెంటర్ వసతిని కల్పించింది. సుబేదారిలోని సఖి వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ హైమావతి కథనం ప్రకారం. సఖి టోల్‌ఫ్రీ నెంబర్ 181కు బుధవారం హనుమకొండ నయీంనగర్‌లోని రోడ్డు మీద ఓ మహిళ చిన్న పాపతో నిస్సాహాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం వచ్చింది. సఖి సిబ్బంది, హనుమకొండ పోలీస్‌ల సాయంతో మహిళను, చిన్నారి పాపను సఖి సెంటర్‌కు తరలించి తాత్కాలిక వసతి కల్పించామని, మరుసటి రోజు గురువారం మహిళను విచారించగా తన మానసిక పరిస్థితి బాగా లేదని గుర్తించి చికిత్స నిమిత్తం డాక్టర్ల సూచనల మేరకు మిస్టరీ ఆఫ్ చారిటీలో చేర్పించినట్లు తెలిపారు. చిన్నారిని సీడబ్ల్యూసీ ఆధ్వర్యంలో బాలసదనంలో చేర్పించినట్లు చెప్పారు. సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయానికి కొత్తకుండలు అందజేత

హన్మకొండ కల్చరల్ : ఉగాదిని పురస్కరించుకుని శ్రీభద్రకాళి దేవాలయానికి తెలంగాణ శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవునూరి రామ్మూర్తి, ప్రజాపతి, ఆధ్వర్యంలో శుక్రవారం మట్టితో తయారు చేసిన కొత్తకుండలను అమ్మవారి సన్నిధిలో అర్చకులు భద్రకాళి శేషుకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రారపు కుమారస్వామి, ప్రజాపతి, గౌరవ అధ్యక్షుడు నాగరాజు, కోశాధికారి భాస్కర్, గోపన్నపల్లి, రాజేష్, భిక్షపతి, అన్నయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షమశిక్షణతో కూడిన విద్యతోనే భవిష్యత్



విద్యార్థులకు విద్యా విధానాన్ని వివరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

నడికూడ : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తేనే మంచి భవిష్యత్ ఉంటుందని ఉపాధ్యాయులు సూచించారు. మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను ములుగు జిల్లా వెంకటాపురం మండలం, నారాయణపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ.. ట్విన్నింగ్ స్కూల్స్ అంటే వివిధ సామాజిక ఆర్థిక నేపథ్యం నుంచి వచ్చిన పాఠశాలల భాగస్వామ్యం అన్నారు. దీని ద్వారా ఉత్తమ అభ్యాసాలు, వనరులను పెంచుకునే అవకాశం ఉటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీడీయూలో ఫ్లాష్ మాబ్

నయీంనగర్: అన్యువల్ ఫెస్ట్‌లో భాగంగా శుక్రవారం కిషన్‌పుర చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో నిర్వహించిన విద్యార్థుల ఫ్లాష్ మాబ్ అందరిని ఆకట్టుకుంది. విద్యార్థులు రంగురంగుల వేషధారణలతో పాటలకు డ్యాన్స్‌లు చేస్తూ అలరించారు. డీజే సాంగ్స్, ఫోక్ సాంగ్స్ పాటలకు నృత్యాలు చేసి ఉర్రూత లూగించారు. ఈ సందర్భంగా సీడీయూ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మానసికోల్లాసానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ రవీందర్, ఏఆర్ గాదె రాంబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 12న హనుమాన్ శోభాయాత్ర

నయీంనగర్: ఏప్రిల్ 12న హనుమాన్ శోభా యాత్ర వరంగల్ రంగశాయిపేట మహంకాళి దేవాలయం నుంచి హనుమకొండ పద్మాక్షి దేవాలయం హనుమద్గిరి వరకు శోభాయాత్ర బైక్ ర్యాలీ ఉంటుందని విశ్వహిందూ పరిషత్ వరంగల్ మహానగర అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యదర్శి వెలగందుల రాజు, భజరంగ్ దళ్ సంయోజక్ కొల్లూరు ఆదిత్య సాయి, వరంగల్ విభాగ్ సహకార్యదర్శి శ్రీరామ్ ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో అందుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

గట్టుమల్లన్న హుండీ లెక్కింపు



హుండీలు లెక్కిస్తున్న సిబ్బంది

వేలేరు : మండలంలోని మల్లికుదుర్ల శివారులో గల గట్టు మల్లికార్జునస్వామి హుండీలను ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వరరావు పర్యవేక్షణలో శుక్రవారం లెక్కించారు. హుండీల ద్వారా రూ. 2,88,738, వివిధ రకాల ఆర్జీత సేవల ద్వారా 35 రోజుల కాలానికి రూ.12,01,145 రాగా మొత్తం రూ.14,89,883 వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయ శాఖ వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఒగ్గు పూజారులు అమరగొండ సాంబరాజు, రాజ్‌కుమార్, మల్లేశ్, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

- మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

వేలేరు : మండలంలోని పీచర గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రధాన రహదారి నిర్మాణ పనుల్లో సంబంధిత కాంట్రాక్టర్లు డ్రెయినేజీ నీరు వెళ్లేందుకు రోడ్డు కింద పైపులు ఏర్పాటు చేయాలని, వాహనాలు వెళ్లేందుకు రోడ్డుపై సీసీతో స్లోప్ చేయాలని కాంట్రాక్టర్‌ను కోరామన్నారు. దీంతో సదరు కాంట్రాక్టర్ తమపై



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు

దౌర్జన్యం చేసి నెట్టివేశారని పోలీస్‌లు సైతం చోద్యం చూడడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు రాజు, శ్యామ్, రవీందర్ ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



నిధుల మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ : నగరంలోని 14వ డివిజన్ ఎస్ఆర్‌నగర్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.50 లక్షలు మంజూరయ్యాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు తెలిపారు. శుక్రవారం దీనికి సంబంధించిన నిధుల మంజూరు పత్రాలను డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఇంతియాజ్, గ్రామశాఖ అధ్యక్షుడు ముచ్చర్ల స్టాలిన్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలం వచ్చిందంటే ఎస్ఆర్‌నగర్ వాసులకు కంటి మీద కునుకు ఉండదన్న విషయాలను ఇంతియాజ్, స్టాలిన్‌లతో పాటు కార్పొరేటర్ తూర్పాటి సులోచనల అభ్యర్థన మేరకు ఈ నిధులను మంజూరు చేయించామన్నారు.

ప్రవక్త సందేశాన్ని అనుసరించాలి

- ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే రేవూరి, పాడి



ఆత్మకూరు : ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి



కమలాపూర్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

ఆత్మకూరు : శాంతి, దయ గుణాన్ని కలిగి ఉండాలని మహ్మద్ ప్రవక్త బోధించిన సందేశాన్ని ప్రతిఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సూచించారు. మండలంలోని గుడెప్పాడ్‌లో శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ అన్నారు. ఇఫ్తార్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా ముస్లిం, హిందులు స్నేహితుల్లా, అన్నదమ్ముల్లా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఖాజా, మాజీ కోఆప్షన్ సభ్యుడు బాబుమియా పాల్గొన్నారు.

కమలాపూర్ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని పండుగని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మండలంలోని గుండేడులో శుక్రవారం రాత్రి ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసి ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ముస్లింలతో కలిసి ఇఫ్తార్ చేశారు. బీఆర్‌ఎస్ పాలనలో తాము రంజాన్ తోఫా అందించామని, కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. తహసీల్దార్ సురేశ్‌కుమార్, ముస్లిం మత పెద్దలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పంపిణీ

- తహసీల్దార్ సత్యనారాయణ

శాయంపేట : ఏప్రిల్ మాసం నుంచి రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ కల్వల సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఏప్రిల్ నెల నుంచి ప్రభుత్వం రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నందున మార్చి నెలలో దొడ్డు బియ్యం నిల్వ ఉంటే సివిల్ సప్లయ్ నుంచి ఆదేశాలు వచ్చే వరకు భద్రపరిచి ఉంచాలని రేషన్ డీలర్లకు సూచించారు. ఏప్రిల్ నెలలో రేషన్‌కార్డు లబ్ధిదారులకు దొడ్డు బియ్యం ఇవ్వొద్దని, సన్న బియ్యం మాత్రమే ఇవ్వాలని అన్నారు. ప్రతి రోజు



మాట్లాడుతున్న తహసీల్దార్ సత్యనారాయణ

ఉదయం 7గంటలకు రేషన్ షాపు తెరిచి ఉంచాలని అన్నారు. రేషన్ డీలర్లు లబ్ధిదారులకు డబ్బులు ఇచ్చి బియ్యం కొనుగోలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రమేశ్‌ఖన్నా, రమేశ్, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సామల మల్లయ్య, డీలర్లు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు తాటి‌చెట్లు దగ్ధం



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కమలాపూర్ : మండలంలోని అంబాల తాటి వనంలో శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని తాటి చెట్లు దగ్ధమయ్యాయి. గీత కార్మికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం అంబాల తాటి వనంలోని కల్లు మండువా సమీపంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 5 చెట్లు పూర్తిగా కాలిపోగా మరికొన్ని చెట్లు స్వల్పంగా దగ్ధమయ్యాయి. గీత కార్మికులు స్థానిక పోలీసులకు సమాచారం అందించగా ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో హనుమకొండ నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

రెండు రోజుల్లో పనులు పూర్తిచేయాలి

- డీఆర్డీఓ శ్రీను

దామెర : మండలంలోని ల్యాదళ్లలో నీటిపారుదల శాఖ క్వార్టర్స్ మరమ్మత్తు పనులు మరో రెండు రోజుల్లో పూర్తిచేయాలని డీఆర్డీఓ మేన శ్రీను అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. వివిధ భవనాల మరమ్మతుల కోసం రూ.30లక్షలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ భవనాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నర్సరీలలోని మొక్కలపై వన సేవకులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. మొక్కలకు నీళ్లు పట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రఘునీ, ఏపీఓ శారద, పీఆర్ డీఈ భానుకుమార్, ఏఈ సమ్మిరెడ్డి, కార్యదర్శి శివశంకర్, శ్రీధర్‌రెడ్డి, జక్కుల రవీందర్, ప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న డీఆర్డీఓ శ్రీను

బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..

- మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి



ఆత్మకూరు : పరామర్శిస్తున్న ధర్మారెడ్డి



ఐనవోలు : నివాళులర్పిస్తున్న దయాకర్ రావు

ఆత్మకూరు : బాధిత కుటుంబాలకు పార్టీ తరుపున అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని పెంచికలపేటలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కోరె సాంబయ్య, నీరుకుళ్లలో మృతిచెందిన వేల్పుల సాంబలక్ష్మి, మల్కపేటలో మృతిచెందిన బొజ్జ అయిలయ్య కుటుంబాలను శుక్రవారం ఆయన పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే తమ ధ్యేయమన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు నత్తి సుధాకర్, వంగాల భగవాన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, పాపని రవీందర్, విశ్వేశ్వర్‌రెడ్డి, రేవూరి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐనవోలులో మాజీ మంత్రి దయాకర్ పరామర్శ..

ఐనవోలు : పెరుమాండ్లగూడెం గ్రామానికి చెందిన దుప్పెల్లి రాజయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం రాజయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. రాజయ్య మృతి తనను కలిచివేసిందని విచారణ వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. దయాకర్‌రావు వెంట నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపల్లి చందర్‌రావు, వర్ధన్నపేట బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, స్వామి, దుప్పెలి కొంరయ ఉన్నారు.